بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 23.06.2017 (TELUGU)**

**ఉద్దేశపూర్వకంగా వరుసగా మూడు జుమాలను వీడిన వ్యక్తి హృదయముపై ముద్ర వేయును. అతని హృదయము నల్లబడిపోవును. నిజమైన విశ్వాసమున్నచో వ్యక్తి ఎన్నడు తన ప్రాపంచిక లాభముల కొరకు తన జుమాలను త్యాగము చేయడు.**

**రమజాన్‌లో పవిత్ర ఖుర్‌ఆన్ పఠనము చేసినందున ఇక ముందు ప్రతి రోజు క్రమం తప్పకుండా కొంతైనా పవిత్ర ఖుర్‌ఆన్ చదవాలని మనకు శ్రద్ధ కలుగవలెను.**

**రమజాన్ తరువాత కూడ మనము మన ప్రార్థనల ప్రామాణికమును కొనసాగించవలెను. తద్వారా ప్రతి క్షణం మనము అల్లాహ్ తఆలా శుభముతో లబ్ది పొందగలము.**

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 23.06.2017 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్, మార్డన్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించిరి.

పవిత్ర రమజాన్ మాసము వచ్చి, వేగంగా గడిచిపోయినది కూడ. నాతో భేటి అయిన వారు సుదీర్ఘ రోజులైనను, వేడి ఎక్కువున్నను ఈ సారి ఉపవాసములు అంతగా తెలియలేదని నాతో అన్నారు. ఈ సారి ఉపవాసములు అసాధారణంగా సులభముగా గడిచిపోయాయని అనడం మాత్రమే సరిపోదు. ఈ శుభప్రదమైన అల్లాహ్ తఆలా రోజులతో మనము ఏమి పొందినామని మనము పరిశీలించుకోవలెను. అల్లాహ్ తఆలా రమజాన్ నెలలో 7వ ఆకాశము నుండి క్రిందికి వచ్చి, తన దాసులకు దగ్గరికి చేరి, వారి దుఆలను వినును, ఉపవాసమున్న వారికి తానే ఫలితమగును, ఈ రోజులలో అల్లాహ్ తఆలా షైతాన్‌ను బంధించును. అటువంటి అల్లాహ్ తఆలా శుభములను, అతని కరుణలతో లబ్ది పొందుటకు మనము ఏమేమి చేశాము. అల్లాహ్ తఆలా ఆదేశములను నమ్ముటకు, అతని బోధన ప్రకారము నడుచుకొనుటకు, గత తప్పులను విడిచిపెట్టుటకు మనమెలాంటి ప్రతిజ్ఞలు చేశాము. ఎంత వరకు మనలో మార్పులు చేసకున్నాము. రమజాన్ వలన మాత్రమే మనము క్రమం తప్పకుండా నమాజులు చేసి, తరువాత సోమరితనము చూపదలచినచో ఇది అల్లాహ్ తఆలా ఆదేశములను పాటించినట్లు కాదు. రమజాన్ నెల వరకు మాత్రమే క్రమం తప్పకుండా జుమా చదవదలచినచో ఇది అల్లాహ్ తఆలా ఇష్టానుసారము నడుచుకోవడం కాదు. రమజాన్ వరకు మాత్రమే మనము దురూద్, స్మరణనను పరిమితం చేయదలచినచో దీనిని అల్లాహ్ తఆలా మనతో ఆశించలేదు. మన సత్ప్రవర్తనలు, ఇతర సత్కార్యములను కేవలం రమజాన్ వరకు మాత్రమే విధిలేక పాటించినచో దీనిని అల్లాహ్ తఆలా మనతో ఆశించలేదు. ఒక శిక్షణ శిబిరం వలె రమజాన్ వచ్చును. మీరు చేయుచున్న సత్కార్యములలో మరింత ప్రగతి చెందుటకు అల్లాహ్ తఆలా రమజాన్‌ను విధించెను. వచ్చే ప్రతి రమజాన్ ముగిసినప్పుడు ఆరాధానలలో, సత్కార్యములలో మనలను క్రొత్త క్రొత్త లక్ష్యములకు, శిఖరములను చేర్చవలెను. తద్వారా మనము ఆరాధనలు, సత్కార్యముల క్రొత్త, ఉన్నత శిఖరాలను స్థాపించువారము కావలెను. సుస్థిరతతో ఆయా సత్కార్యములను పాటించాలని అల్లాహ్ తఆలా మనతో ఆశించును. اَقِیۡمُوا الصَّلٰوۃَ నమాజులను సలుపుము, నమాజులను నిర్ణీత సమయములో ఉత్తమ రీతిలో సలుపుమని అనెను. حٰفِظُوۡا عَلَی الصَّلَوٰتِ وَالصَّلٰوۃِ الۡوُسۡطٰی అనగా అన్ని నమాజులు, ప్రత్యేకంగా మధ్య నమాజును సరిగ్గా పాటించుమని ఆదేశించెను. ఐదు నమాజులు విధించడినట్లు ప్రతి ముస్లింనకు తెలుసు. అందుకే ఐదు నమాజుల రక్షణ ఆదేశము గలదు. ప్రత్యేకంగా మధ్య

నమాజు గురించి తెలుపబడెను. సలాతుల్ వుస్తా అనగా మధ్య లేదా ముఖ్యమైన నమాజ్. అనగా నమాజ్ ప్రాముఖ్యత పెరిగేటట్లు గల నమాజ్ సమయము. ప్రతి నమాజ్‌ను అల్లాహ్ తఆలా విధించినందున ప్రతి నమాజ్ ముఖ్యమే అయినప్పుడు సలాతుల్ వుస్తాకు ఎందుకు ప్రాధాన్యతనిచ్చెను. ఎందుకనగా కొన్ని నమాజుల సమయమున మానవుడు వ్యక్తిగత లేదా ప్రాపంచిక కోరికలకు ప్రాధానత్యనిచ్చును. ఫజర్ నమాజ్ సలుపుట ఒకరికి కష్టమగును. అప్పుడు లేచి ఫజర్ చదవడం అల్లాహ్ తఆలాకు సమీపమున చేర్చును. కనుక అతని కొరకు అది ముఖ్యమైన నమాజ్ అగును. తమ పని, వ్యాపారము వలన జుహర్, అసర్ నమాజ్ చదవడం ఒకరికి కష్టమగును. కనుక ఆ నమాజ్ ప్రాముఖ్యత పెరిగిపోవును. అనగా కష్టపడి, ప్రయత్నించి మానవుడు వచ్చి అల్లాహ్ తఆలా ప్రార్థన చేసినచో అల్లాహ్ తఆలా అతని కృషిని అభినందించుచు సత్కరించును.

రమజాన్ వరకు మాత్రమే పరిమితం చేయక అల్లాహ్ తఆలా అనేక చోట్ల నమాజ్ గురించి మనకు సూచించెను. నమాజులు, జుమాలు, రమజాన్ గురించి ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ఆదేశమిచ్చిరి. దానిని ఒక విశ్వాసి, అల్లాహ్ తఆలా భీతి కలిగిన వ్యక్తి అనుక్షణం గుర్తుంచుకోవలెను. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఐదు నమాజులు, జుమా రాబోవు జుమా వరకు, రమజాన్ రాబోవు రమజాన్ వరకు వాటి మధ్య జరిగిన సంభవించిన పాపములను అతడు పెద్ద పాపములు చేయనంత వరకు తుడిచిపెట్టును. ఐదు నమాజులు కఫ్ఫారహ్‌గా మారునని ఇక్కడ స్పష్టము చేసెను. మానవుడు శతవిధాలా ప్రయత్నించి ఐదు నమాజులు చేసినప్పుడు రెండు నమాజులకు మధ్య గల వ్యవధిలో పాపముల నుండి దూరముండుటకు ప్రయత్నించినప్పుడు, చిన్న చిన్న లోపములు సంభవించినచో అల్లాహ్ తఆలా వాటిని క్షమించును. కాని నమాజును నిర్ణీత సమయములో పూర్తి నియమాలతో సలుపవలెను. ఐదు నమాజులు విధించబడినట్లే జుమా కూడ విధించబడెనని తెలిపి ప్రతి జుమా ప్రాముఖ్యతను కూడ స్పష్టము చేసెను. ఒక జుమా నుండి రాబోవు జుమా వరకు సంభవించే చిన్న తప్పులు, పొరపాట్లు, చిన్న పాపములను కూడ అల్లాహ్ తఆలా క్షమించును. ఈ వ్యవధిలో చిన్న పాపములు చేసినను అల్లాహ్ తఆలా క్షమించునని దీని అర్థము కాదు. దీని అర్థమేమనగా మానవ లోపముల వలన ఏదేని తప్పు జరిగినచో నమాజులు, జుమాలో క్రమం తప్పకుండా పాపముల పట్ల క్షమాపణ కోరవలెను, ఇక ముందు తప్పులు చేయమని ప్రతిజ్ఞ చేయవలెను, అప్పుడు అల్లాహ్ తఆలా క్షమించును.

జుమాలను క్రమం తప్పకుండా సలుపు ప్రాముఖ్యతను తెలుపుచు ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఉద్దేశపూర్వకంగా వరుసగా మూడు జుమాలను వీడిన వ్యక్తి హృదయముపై అల్లాహ్ తఆలా ముద్ర వేయును. మరొక కథనములో అతని హృదయము నల్లబడునని గలదు. ప్రతి ఒక్కరు జుమా ప్రాముఖ్యతను గుర్తించవలెను. నేడు రమజాన్‌లోని చివరి జుమా. రమజాన్ చివరి జుమా అని, అందుకే ఇక్కడి పెద్ద మస్జిద్‌నకు వచ్చి చదువవలెనని కొందరు వచ్చినారు కాచవ్చును. చివర జుమా తప్పక చదవవలెనని కొందరు భావించి వచ్చియుంటారు. రమజాన్‌లోని జుమాలను చదువుము లేదా రమజాన్‌లోని చివరి జుమాను చదువుము, తద్వారా పుణ్యము లభించునని అల్లాహ్ తఆలా అనలేదు. ప్రతి జుమా ప్రాముఖ్యతను చెప్పెను. అల్లాహ్ తఆలా ఇట్లనెను.

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْٓا اِذَا نُوْدِيَ لِلصَّلٰوةِ مِنْ يَّوْمِ الْجُمُعَةِ فَاسْعَوْا اِلٰى ذِكْرِ اللّٰهِ وَذَرُوا الْبَيْعَ ؕ ذٰلِكُمْ خَيْرٌ لَّكُمْ اِنْ كُنْتُمْ تَعْلَمُوْنَ

(జుమా:10) అనగా ఓ విశ్వాసులారా! శుక్రవారపు ఒక భాగములో ప్రార్థన (నమాజ్) కొరకు పిలువబడినప్పుడు అల్లాహ్ స్తోత్రము వైపు వ్యాపారమును విడిచి శీఘ్రగతిలో వెళ్లుము. మీకు తెలిసియున్నచో మీ కొరకిది ఉత్తమమైనది.

ప్రతి జుమా నామజ్‌ను ప్రత్యేక ఏర్పాట్లతో సలుపవలెనని విశ్వాసమును ప్రకటించిన విశ్వాసికి ఆదేశములు గలవు. తమ వ్యాపారములు, తమ కార్యము, తమ ఇతరత్రా పనులను విడిచిపెట్టుము. మీకు తెలిసినచో ఇది మీకు మేలు కలిగించునని అల్లాహ్ తఆలా అనెను. ఇందులో శుభము గలదు. దీనితో మీ వ్యాపారములలో శుభము

కలుగును. నిజమైన విశ్వాసమున్నచో మానవుడు తన ప్రాపంచిక లాభముల కొరకు తన జుమాలను ఎన్నడు త్యాగము చేయడు.

జుమాల గురించి నేను చెప్పదలచినదేమనగా జుమా పురుషులపై విధించబడెను. మహిళలు రాగలిగినచో మంచిదే. అదనపు పుణ్యము పొందుచున్నారు. రావచ్చును తప్పు లేదు. కాని కొందరు పిల్ల తల్లులు వచ్చినచో పిల్లలకు కూడ జుమా చదవాలనే శ్రద్ధ కలుగును. ప్రాముఖ్యత ఏర్పడును. కాని జుమాలో హాజరగుట పురుషులకు మాత్రమే విధించబడెను. దీని గురించి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశము చాలా స్పష్టముగా గలదు. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. జమాఅత్‌తో కలిసి జుమా సలుపుట ప్రతి ముస్లిం కర్తవ్యము. అనగా విధించబడెను. కేవలం నలుగురు రకాల వ్యక్తులకు మినహాయింపు గలదు. అనగా బానిసలు, స్త్రీలు, పిల్లలు, రోగులు. ఈ దేశములలో ఉద్యోగము చేసేవారు తమ యజమానులకు చెప్పి జుమా కొరకు జుమా సమయమున సెలవు తీసుకొనుటకు ప్రయత్నించవలెను. కొందరు ప్రయత్నించగా వారికి అనుమతి లభించినది. తప్పనిసరి పిరిస్థితిలో ముగ్గురు, నలుగురు అహ్మదీయులు ఒక చోట చేరి జుమా చదువవలెను. ప్రతి ఒక్కరు అనగా పురుషుడు, స్త్రీ, పిల్లలు అందరు పండుగలో హాజరగుట అనివార్యము.

నేడు పెద్ద సంఖ్యలో జుమా కొరకు ఇక్కడికి ప్రజలు వచ్చారు. అందుకే నేను ఇటువైపు సూచించుచున్నాను. పురుషులు తమ జుమాలను ప్రత్యేకంగా రక్షించుకోవలెను. ఒక రమజాన్ నుండి రాబోవు రమజాన్ వరకు పాపములు క్షమించబడుట గురించి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఒక రమజాన్ నుండి రెండవ రమజాన్ వరకు మధ్యలో సంభవించిన పాపములను అల్లాహ్ తఆలా క్షమించును. పాపముల క్షమాపణమునకు గల కారణాలను వారు వరుసగా తెలుపుచున్నారు. మొదట నమాజ్, తరువాత జుమా, అనంతరం రమజాన్. సంవత్సరం తరువాత రమజాన్ ప్రార్థనలే పాపములను క్షమించుటకు కారణమగుననే అపోహ ఈ వరుస క్రమంతో తొలగిపోవును. ఈ వరుస క్రమం తనకు తెలుపునదేమనగా ఐదు పూటల నమాజులు ప్రతి రోజు తమ రక్షణలోకి తీసుకొని, ఏడవ రోజు జుమాలో ప్రవేశించి, జుమా శుభములును అందించును. సంవత్సరం మొత్తంలో చదివిన జుమాలు రమజాన్‌లో చేర్పించును. అనంతరం పవిత్ర రమాజాన్ శుభములు కలుగును. నీ దాసుడు పెద్ద పెద్ద పాములకు దూరముండుచు రోజు ఐదు పూటలు నీ ఆస్థానములో హాజరైనాడని ప్రతి రోజు చేసిన ఐదు నమాజులు అల్లాహ్‌ను వేడుకొనును. ఏడు రోజులు పెద్ద పెద్ద పాపముల నుండి తనను తాను రక్షించుకొంటూ ఏడవ రోజు ఆస్థానములో హాజరైనాడని జుమా వేడుకొనును. రమజాన్ హక్కు చెల్లించిన తరువాత పాపముల నుండి దూరముండుచు, పుణ్యములు చేయుచు ఈ రమజాన్‌లో ప్రవేశించాడని రమజాన్ వేడుకొనును. తన కరుణ, క్షమాపణ, అగ్ని నుండి దూరముండు దశకముల నుండి ఇతనికి శుభములు అందించుము.

దయామయుడు, కారుణ్యమూర్తి అయిన అల్లాహ్ తఆలా తన శుభము అందించుచు మానవున్ని తన కరుణామయ ఆవరణలోకి చేర్చును. షైతాన్ దాడుల నుండి అతన్ని రక్షించును. మనలోని ఈ భావనతో తమ నమాజులు, జుమాలు, తమ ఉపవాసముల హక్కులు చెల్లించువారు ఎంతో అదృష్టవంతులు. రమజాన్ ఈ వాతావరణం నుండి శాశ్వతంగా అల్లాహ్ తఆలా ప్రార్థన హక్కును చెల్లించే పవిత్రతను పొంది బయటకు వచ్చేవారము.

పవిత్ర ఖుర్‌ఆన్ పఠించు వైపు రమజాన్‌లో ప్రత్యేక శ్రద్ధ కలుగును. కనీసం ఒక్కో సారైనా పవిత్ర ఖుర్‌ఆన్ పూర్తి చేయాలని చాలా మంది ప్రయత్నించుచుందురు. ఎందుకనగా ఇది సున్నత్. కాని రమజాన్‌లో పవిత్ర ఖుర్‌ఆన్ పఠనము చేసినందున ఇక ముందు ప్రతి రోజు క్రమం తప్పకుండా కొంతైనా పవిత్ర ఖుర్‌ఆన్ చదవాలని మనకు శ్రద్ధ కలుగవలెను. నమాజుల వివిధ సమయముల గురించి అల్లాహ్ తఆలా సూచించి, దాని ప్రాముఖ్యత తెలిపినట్లే ఈ ఆదేశము కూడ ఇచ్చెను. وَقُرْاٰنَ الْفَجْرِ ؕ اِنَّ قُرْاٰنَ الْفَجْرِ كَانَ مَشْهُوْدًا అనగా ఫజర్ సమయమున పవిత్ర

ఖుర్ఆన్ పఠనమునకు కూడ ప్రాధాన్యతనివ్వుము. ఫజర్ సమయమున ఖుర్ఆన్ చదువుట నిశ్చయముగా సాక్ష్యమివ్వబడును. పవిత్ర ఖుర్ఆన్ చదువుట కేవలం ప్రత్యేక రోజుల కొరకు మాత్రమే విధించబడలేదు. నమాజులతో కలిపి దానిని ప్రస్తావించి దాని ప్రాముఖ్యతను పెంచెను. పఠనముతో పాటు దానిని అర్థము చేసుకొను అవసరము గలదు. దాని అనువాదము చదువవలెను. తద్వారా అల్లాహ్ తఆలా ఆదేశములు తెలియును. నేటి కాలములో ముస్లిములు అనబడు వారు కూడ దీనిని విస్మరించినందున క్రమం తప్పకుండా దీనిని పఠించవలసిన అవసరమున్నది. పవిత్ర ఖుర్ఆన్‌ను గౌరవించినవారు ఆకాశమున గౌరవము పొందుతురని ఇటువైపు సూచించు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిసలాతు వస్సలాం కూడ ఆదేశించిరి. ఆకాశమున గౌరవము పొందాలని ఆశించని వారెవరున్నారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పదే పదే మనకిట్లు సూచించారు. నా బైఅత్‌లో చేరిన మీరు ప్రార్థనల ద్వారా, గొప్ప ప్రవర్తనల ద్వారా కూడ సదా తమలో పవిత్ర మార్పులు కలిగించుకొనుము. ఒక చోట వారిట్లనిరి. మానవుడు పవిత్ర మార్పు. సత్యము, వినమ్రతతో అక్రమ మార్గములు, ఆశా ద్వారములను మూసి వేసి అల్లాహ్ తఆలా ఆస్థానయములో చేతులు చాపనిదే అల్లాహ్ తఆలా సహాయ, సహకారము పొందుటకు అతడు అర్హత సాధించడు. కాని అతడు అల్లాహ్ తఆలా ఆస్థానములో పడియుండి, అతనితో దుఆ చేసినప్పుడు అతడీ స్థితి కరుణ, దయను ఆకర్షించును. అల్లాహ్ తఆలా ఆకాశము నుండి మానవుని హృదయ లోతును చూచును. ఎక్కడైనా ఎటువంటి అంధకారము లేదా అన్యారాధన లేదా దురాచారములోని ఇసుమంత యున్నను అతని దుఆలను, ప్రార్థనలను అతని ముఖముపై త్రిప్పికొట్టును. అతని హృదయము అన్ని రకాల తుచ్ఛ కోరికలు, అంధకారము నుండి పవిత్రముగా యున్నదని చూచినచో అతని కొరకు కరుణామయ ద్వారములను తెరిచి, తన నీడలో తీసుకొని అతని సంరక్షణ బాధ్యతను స్వయముగా స్వీకరించును.

అల్లాహ్ తఆలా అతని ప్రవక్త చెప్పిన మాటలు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సవివరంగా తెలిపిన విషయములను సదా మనము గుర్తుంచుకొంటూ తమ జీవితములను గడుపుటకు ప్రయత్నిస్తామని మనలోని ప్రతి ఒక్కరు ప్రతిజ్ఞ చేయుచు రమజాన్‌నకు వీడ్కోలు పలుకవలెను. మనమిట్లు చేసినప్పుడే మనము రమజాన్‌ను అల్లాహ్ తఆలా అతని ప్రవక్త ఆదేశము ప్రకారము గడుపుటకు ప్రయత్నించినామని అనవచ్చును. అల్లాహ్ తఆలా ఇందుకు మనందరిని అనుగ్రహించుగాక!

ఖుత్బా జుమా చివరలో హుజూరె అన్వర్ శ్రీమతి ముష్తాక్ జుహ్రా భర్త శ్రీ చౌధ్రీ జహూర్ అహ్మద్ బాజ్వా గారు ఆఫ్ రబ్వా, శ్రీ అబూ బకర్ ఆఫ్ ఈజిప్టు గారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని ప్రకటించి వారిరువురి సద్గుణములను ప్రస్తావించిరి.

☆☆☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Hafiz Syed Rasool Niyaz, Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

..................................................

..................................................

..................................................